అత్తాకోడళ్ల పెత్తనంతో నలిగిపోతున్న ప్రజలు

మాట్లాడుతున్న లేగ రాంమోహన్‌రెడ్డి

పాలకుర్తి, ఏప్రిల్ 9: అత్తా కోడళ్ల పెత్తనంతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు నలిగిపోతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. సంక్షేమ పథకాల విషయంలో, కల్యాణలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి మండలం రాఘవపురంలో ఉడుత ఐశ్వర్య అనే పేద యువతి వివాహం జరిగిన నేపథ్యంలో కల్యాణలక్ష్మి పథకంలో వచ్చిన చెక్కును స్థానిక తహసీల్దార్, కాంగ్రెస్ నాయకులు కలిసి ఆపారని వివరించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, ఆమె అత్త హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఎందుకు స్పందించడం లేదన్నారు. ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యమన్నారు. ఎమ్మెల్యే నిర్లక్ష్యంతోనే నియోజక వర్గంలో సాగు నీరందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మారం రవికుమార్, దుంపల సంపత్, కమ్మగాని శ్రీకాంత్, వెల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, పూజారి మహేశ్, పబ్బా సంతోష్, రవి,ఆశోక్, బెల్లి సతీశ్, కొంరయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

ఎక్స్‌టెన్షన్ అధికారుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 9 : మహిళా సంక్షేమశాఖ ఎక్స్‌టెన్షన్ అధికారుల సంఘం జిల్లా నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా బైరగాని సావిత్రి, ఉపాధ్యక్షురాలిగా బీ సరస్వతి, కార్యదర్శిగా జీ సునీతాదేవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎస్ అనిత, కోశాధికారిగా పీ సరళ, కార్యవర్గ సభ్యులుగా కవిత, వసంత, సుజాత, దూలమ్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ జిల్లాలో ఎక్స్‌టెన్షన్ అధికారుల సంఘం బలోపేతానికి కృషి చేయడంతో పాటు సంక్షేమానికి పాటుపడతామని పేర్కొన్నారు.

సన్న బియ్యం పథకాన్ని వినియోగించుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 9 : రేషన్‌షాపుల ద్వారా అందించిన సన్నబియ్యం పథకాన్ని పేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీలో తాటికొండ యాదమ్మ, లింగయ్య ఇంట్లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి రేషన్ షాపు ద్వారా అందించిన సన్న బియ్యంతో భోజనం చేశారు. లబ్ధిదారు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కడియం, జిల్లా కలెక్టర్ సన్మానించారు. సన్న బియ్యంతో చేసిన భోజనం రుచిగా ఉందన్నారు. అనంతరం కడియం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సీఎం రేవంత్‌రెడ్డి పేదల కోసం సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. సన్న ధాన్యం ఎక్కువ సాగయ్యేలా ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుందని, క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ శ్రీకాంత్, మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యా శిరీష్ రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, సింగపురం వెంకయ్య, చింత ఎల్లయ్య, సున్నం యాదగిరి, జీడి రమేశ్, నీల శ్రీధర్, నర్సింహులు, కనకం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం

శిబిరాన్ని పరిశీలిస్తున్న సివిల్ జడ్జి విక్రమ్

జనగామ రూరల్, ఏప్రిల్ 9 : మండలంలోని పసరమడ్ల శివారులోని కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఓబుల్ కేశ్వాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆథారిటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన శిబిరాన్ని బుధవారం జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో తరచూ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. వీటన్నింటికీ భయపడకుండా సకాలంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కావురి మల్లికార్జున్, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి రవీందర్ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి ప్లోరెన్స్, మండల వైద్యాధికారి ఉల్లెంగుల ప్రవీణ్ కుమార్, డాక్టర్లు శ్రీతేజ, మౌనిక, ఆశ్రమ ఇన్‌చార్జి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పన జిల్లా అధికారిగా సాహితీ

కలెక్టర్‌కు మొక్కను అందిస్తున్న సాహితీ

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 9 : జిల్లా ఉపాధి కల్పన అధికారిగా సాహితీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించేలా కృషిచేస్తానన్నారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను కలిసి మొక్కను అందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథపల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

దేవరుప్పల తహసీల్దార్‌గా ఆండాళు

దేవరుప్పుల, ఏప్రిల్ 9: దేవరుప్పుల తహసీల్దార్‌గా ఏ ఆండాళు గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక్కడి తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి తరిగొప్పుల మండలానికి బదిలీ అ య్యారు. జనగామ ఆర్డీవో ఆఫీసులో డీఏవో బాధ్యతలు నిర్వహిస్తున్న ఆండాళు దేవరుప్పుల తహసీల్దార్‌గా ట్రాన్స్‌ఫర్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కోళ్ల చంద్రయ్య(ఫైల్)

వృద్ధుడి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 9 : కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకార.. మండలంలోని మీదికొండకు చెందిన కోళ్ల చంద్రయ్య (60) బుధవారం ఎక్సెల్ వాహనంపై స్టేషన్ ఘన్‌పూర్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో హనుమకొండ గోపాలపురం ప్రాంతానికి చెందిన సానికొమ్మ ప్రణీత్ రెడ్డి కారులో హైదరాబాద్ నుంచి వస్తూ చాగల్లు సమీపంలో ఢీకొట్టడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేషన్ బియ్యం పంపిణీలో మోసాలు

- కాంటా కొడుతున్న డీలర్లు
- షాపుల వద్ద కనిపించని స్టాక్ బోర్డులు, సరుకుల వివరాలు
- పట్టించుకోని పౌరసరఫరాల శాఖ అధికారులు

ఆగాపేటలో రేషన్ షాపు వద్ద నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు

తూకంలో తక్కువ చూపుతున్న వేయింగ్ మిషన్

నర్మెట, ఏప్రిల్ 9: ప్రజాపంపిణీ వ్యవస్థలో భాగంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న బియ్యంలో డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తున్న వైనం మండలంలోని పలుచోట్ల నెలకొంది. క్షేత్ర స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షించకపోవడంతో లబ్ధిదారులకు చేరాల్సిన బియ్యంలో కోత పెడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మాకు పైనుంచి తక్కువ తూకంతో బస్తాలు వస్తున్నాయని రేషన్ డీలర్లు చెబుతున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి 500 గ్రాముల నుంచి 600 గ్రాముల వరకు తూకంలో మోసం చేస్తూ అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు రేషన్ బియ్యం విక్రయిస్తూ లబ్ధిదారులకు నష్టం కలిగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నర్మెట మండలంలో 17 రేషన్ షాపులున్నాయి. వీటి పరిధిలో 7,529 రేషన్‌కార్డులుండగా, మొత్తం 2,25,17 మంది లబ్ధిదారులు ఉన్నారు. మండల వ్యాప్తంగా 142.432 మెట్రిక్ టన్నుల బియ్యం నెలవారీగా పంపిణీ చేయాల్సి ఉంది.

లబ్ధిదారులు రేషన్ బియ్యం కోసం షాపునకు వెళ్లగానే డీలర్లు ఎలక్ట్రిక్ వేయింగ్ మిషన్‌పై గోనె సంచిని వేసి తూకం వేస్తున్నారు. దీంతో సుమారు ఒక్కో లబ్ధిదారుడికి 500 గ్రాముల నుంచి 600 గ్రాముల వరకు తక్కువ బియ్యం అందుతున్నాయి. అధికారులు పర్యవేక్షణా లోపం మూలంగా రేషన్ డీలర్లు పేదల బియ్యంను దోచుకుంటున్నారు. మండలంలోని ఆగాపేట రేషన్ షాప్ నంబర్ 2810005లో లబ్ధిదారులు బుధవారం తూకంలో డీలర్ మోసం చేస్తున్నాడని ఆందోళన నిర్వహించారు. మోసాలపై ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పకుండా మాకు పై నుంచి అంతే వస్తున్నాయని చెబుతున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించి, అక్రమాలకు పాల్పడుతున్న రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గోనె సంచి వేసి తూకం వేస్తున్నడు..

ప్రతిసారి బియ్యం జోకేటప్పుడు ముందుగా గోనె సంచిని వేస్తాడు. దీంతో అరకిలో బియ్యం తక్కువ వస్తున్నయి. నాకు రావాల్సిన 18 కిలోల బియ్యానికి బదులు తక్కువగా వస్తున్నాయి. ఇదేమిటని ప్రశ్నిస్తే ఏదోఏదో చెబుతాడు. ఎప్పటికీ ఇదే జరుగుతున్నది. దీనిని సంబంధిత అధికారులు పరిశీలించి నివారించాలి. –సాయవ్వ, ఆగాపేట

500 గ్రాములు తక్కువ వచ్చాయి..

నేను ఎప్పటిలాగే 24 కిలోల బియ్యం తీసుకెళ్లాను. కాంటపైన గోనె సంచి వేసి తూకం వేసి ఇచ్చాడు. ఇంటికి వెళ్లి చూసి మళ్లీ తిరిగి రేషన్ షాపుణకు తీసుకువచ్చి తూకం వేయగా 500 గ్రాములు తక్కువ ఉంది. డీలర్‌ను నిలదీయగా మిగతా సంచిని తీసేసి తూకం వేసి ఇచ్చాడు. అయినా ఎప్పటికీ ఇదే సమస్య ఉంటున్నది. –కోనేటి అనిల్‌కుమార్ , ఆగాపేట

గుట్కా ప్యాకెట్లు చూపుతున్న ఎస్సై శ్రీదేవి

తరిగొప్పలలో గుట్కా ప్యాకెట్లు సీజ్

తరిగొప్పుల, ఏప్రిల్ 9: నిషేధిత గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కిరాణం షాపు యాజమని నర్సింహులు ప్రభుత్వ నిషేధించిన గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో బుధవారం కిరాణా షాపును తనిఖీ చేయగా రూ.13 వేల విలువైన గుట్కా ప్యాకెట్లు లభించాయి. వీటిని సీజ్ చేసి నర్సింహులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గుట్కాలను విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలి

కొడకండ్లలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న యశస్వినీరెడ్డి

దేవరుప్పుల, ఏప్రిల్ 9: రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్ల ఆండాళు అన్నారు. బుధవారం మండలంలోని కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, మన్‌పహాడ్, ధర్మాపురం, దేవునిగుట్ట తండా, లకావత్ తండా (తూర్పు), కడవెండి, సీతారాంపురంలో ఐకేపీ నేతృత్వంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అండాళు మాట్లాడుతూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రయోజనం పొందాలన్నారు. ఐకేపీ డీపీఎం కవిత, ఏపీఎం వెంకట్‌రెడ్డి, సీసీలు సోమనారాయణ, శంకరయ్య, సుదర్శనం, చందన మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్ల ఉమ పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రకుంట తండాలో ఐకేపీ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. శివరాజ్‌యాదవ్ మాట్లాడుతూ ధాన్యంలో తేమశాతం ఎక్కువ లేకుండాచూడాలని కోరారు. దళారులను నమ్మి బయట అమ్ముకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, బన్సీ నాయక్, శ్రీకాంత్, రజనీకాంత్, రమేశ్, నరేందర్ పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంతోపాటు రామేశ్వరం, పాకాల, నర్సింగాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయం గా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ నల్లా ఆండాలు, వైస్ చైర్మన్ సాయి పాల్గొన్నారు.

పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు తగ్గించాలి

జనగామలో సిలిండర్‌తో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 9 : పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలో సీపీఐ కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక నెహ్రూపార్కు వద్ద వంట గ్యాస్ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య మాట్లాడుతూ వంట గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం రూ.50 పెంచడం సరైంది కాదని తెలిపారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు కట్టెల పొయ్యే దిక్కయ్యే పరిస్థితి నెలకొందన్నారు. పెంచిన ధరలను తగ్గించకుంటే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల శ్రీనివాస్, ఆది సాయన్న, మోటె శ్రీశైలం, ఉప్పల అయిలయ్య, మధు, సుధాకర్, అరుణ, సఖి, విజయ, యాదలక్ష్మి, వనజ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులతో నిరసన తెలిపిన అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. మహేందర్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు నానా ఇబ్బందులు పడుతుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరిన్ని భారాలు మోపుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి ఐలయ్య, పొదల నాగరాజు, మైలారం వెంకటేశ్వర్లు, పొదల లవకుమార్, కడారి ఆంజనేయులు, కుమార్, రాములు, వెంకటయ్య, యాదగిరి పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 9 : దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడానికి అధికారులు కృషి చేయాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్య, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, దేవాదుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అశోక్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో భూసేకరణ, పెండింగ్ పనుల పురోగతి, సాగునీటి సరఫరాపై చర్చించారు. ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. భూసేకరణతో పాటు పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. మల్లన్నగండి లిఫ్ట–1, 2 పనులను జూలైలోపు పూర్తి చేసి సాగునీరు అందించాలని ఆయన ఆదేశించారు. డిసెంబర్‌లోపు అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాలువ పనులు పూర్తి కావాలన్నారు. ఆర్ఎస్ ఘన్‌పూర్ నుంచి నవాబుపేట ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు.కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా మాట్లాడుతూ అధికారులంతా సమన్వయంతో వ్యవహరించి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, నీటి పారుదలశాఖ ఎస్ఈలు, ఈఈలు పాల్గొన్నారు.

జనగామ పట్టణ అభివృద్ధికి కృషి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 9 : జనగామ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ పింకేశ్ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న బతుకమ్మ కుంట రహదారితోపాటు ఆర్టీసీ చౌరస్తాలో ట్రాఫిక్ కంట్రోల్ రూమ్, నాలుగు రోడ్ల కూడలి, నెహ్రూపార్కు, ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ జనగామ పట్టణ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. ఇందుకు ప్రతిఒక్కరూ సహకారం అందించాలని పింకే శ్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సహాయ ఇంజినీర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల పక్షాన నిలిచిన 'కడవెండి' యోధులు

మావోయిస్టు నేత రేణుక సంస్మరణ సభలో వక్తలు

కడవెండిలో రేణుకపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

దేవరుప్పుల, ఏప్రిల్ 9: తెలంగాణ రైతాంగ సాయుధ పోరు నుంచి నేటితరం వరకు పీడితప్రజల పక్షాన నిలిచిన కడవెండికి చెందిన వీరుల త్యాగాలు మరువలేనివని అమరుల బంధుమిత్రుల సంఘం అధ్యక్షురాలు పద్మకుమారి అన్నారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్ట్ అగ్రనేత గుమ్మడవల్లి రేణుక అలియాస్ మిడ్కో సంస్మరణ సభ బుధవారం మండలంలోని కడవెండిలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నేతలు, కుటుంబ సభ్యులు రేణుక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రేణుక విప్లవ సాహిత్య కృషిపై 'అందరసొంటి సావు కాదు..' అనే పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. వక్తలు మాట్లాడుతూ కడవెండి లాంటి పోరుగడ్డ ప్రపంచ చరిత్రలో అరుదుగా ఉంటుందని పేర్కొన్నారు. పీడిత ప్రజల పక్షాన పోరాడి ఎందరో అమరులైన ఈనేల కాళేశ్వరం తీర్థం కన్నా ఉత్తమమైనన్నారు. ఈ మట్టిలో దాగి ఉన్న అమరుల ఆశయాల విత్తనాలు తలా పిడికెడు చేబూని మన పల్లెల్లో చల్లితే, రేణుక స్వప్నం ఫలిస్తుందన్నారు. రేణుక పేదల పక్షాన పోరాటం చేయడమేకాదు, తన రచనలతో ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించి, ఉద్యమాల వైపు పరుగులెత్తించిందన్నారు. రేణుక తల్లి జయమ్మ మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షపాతిగా నిలిచి వారి మనసులు చూరగొన్న తన బిడ్డ అనారోగ్యంతో ఉండగా ఎన్‌కౌంటర్ పేరుతో పొట్టన పెట్టుకున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో రేణుక కుటుంబ సభ్యులు గుమ్మడవెల్లి సోమయ్య, జయ మ్మ, జీవీకే ప్రసాద్, పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమల, పీవోడబ్ల్యూ సంధ్య, విరసం నాయకులు అరసువెల్లి కృష్ణ, మాభూమి సంధ్య, వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్, రచయితలు ఏకే ప్రభాకర్, అనురాధ, తాయమ్మ, కరుణ, ఉషన్న, బల్ల సావిత్రి, ఏపీటీఎఫ్ నుంచి ఎర్రంరెడ్డి నర్సింహారెడ్డి, ప్రజాకళామండలి నుంచి రాజనర్సింహ, అరుణోదయ సంస్థ నుంచి నిర్మల, సురేశ్, గాజర్ల అశోక్, ఝాన్సీ, సాంబమూర్తి, తెలంగాణ విద్యావంతుల వేదిక నుంచి గురజాల, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు ఇప్ప పృథ్వీరెడ్డి, డీటీఎఫ్ నుంచి రవీందర్, గంగాధర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన ప్రశాంత్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ప్రశాంత్

దేవరుప్పుల, ఏప్రిల్ 9 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి దౌపాటి ప్రశాంత్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన ఆయన పార్టీ అధినేత కేసీఆర్‌తో రాజకీయ అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అధినేత కోరారు.

కళ్లెంలోని రేషన్ షాపును తనిఖీ చేస్తున్న డీసీఎస్‌వో సరస్వతి

రేషన్ షాపులను ప్రతిరోజూ తెరవాలి

లింగాలఘనపురం, ఏప్రిల్ 9 : రేషన్ షాపులను ప్రతి రోజూ తెరిచే ఉంచాలని డీసీఎస్‌వో సరస్వతి డీలర్లకు సూచించారు. మండలంలోని కళ్లెం, నాగారంలోని రేషన్ షాపులను బుధవారం ఆమె తనిఖీ చేశారు. సరస్వతి మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని నిర్దేశించిన సమయంలో లబ్ధిదారులకు అందించాలన్నారు. రేషన్ దుకాణాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం పర్యటనలో అపశృతి

షాపును ప్రారంభిస్తుండగా ఎగిసిపడిన మంటలు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 9 : డివిజన్ కేంద్రంలోని ఓ షాపును ప్రారంభించేందుకు బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాగా అపశృతి చోటు చేసుకుంది. షాపును ప్రారంభిస్తుండగా పటాకుల మిరుగులు పడి టెంట్ కాలిపోయింది. వరంగల్–హైదరాబాద్ హైవేకు సమీపంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నీల వెంకటేశ్వర్లు, నీల వీరస్వామి, ఆర్ఆర్‌యు కంగన్ హాల్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఇదే సమయంలో కొందరు పటాకులు కాల్చడంతో మిరుగులు టెంట్‌పై పడి అంటుకుంది. పోలీసులు, స్థానికులు అప్రమత్తమై మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాల